# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 54 పేజీలు: 4 వెల: రూ.4/- గురువారం 16 అక్టోబర్ 2025 ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కాంగ్రెస్‌లో రచ్చ రచ్చ.. మంత్రి సురేఖ ఇంటి మీదికి పోలీసులు..

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం)



అర్ధరాత్రి హైడ్రామా మంత్రి సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు మంత్రి ఇంటిపైకి వచ్చిన పోలీసులపై సురేఖ, ఆమె కూతురు సుస్మిత మండిపడ్డారు. వారిలో మహిళా పోలీసులు కూడా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హైడ్రామా కొనసాగుతుండగానే మాజీ ఓఎస్డీ సుమంత్‌ను తన వెంట కారులో ఎక్కించుకుని కొండా సురేఖ అక్కడినుంచి వెళ్లిపోయారు.

# జిల్లాల యాత్రకు కవిత

## జాగృతి జనంబాట పోస్టర్ ఆవిష్కరణ




తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల యాత్రకు కవిత శ్రీకారం

దీపావళి తర్వాత 33 జిల్లాల్లో పర్యటనకు ప్లాన్

ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం)

సామాజిక చైతన్యం కోసమే 'జాగృతి జనం బాట' యాత్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. హైదరాబాద్‌లో యాత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దారులు వేరైనప్పుడు కేసీఆర్ ఫొటో వాడటం సరికాదని భావించినట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే బాగుంటుందనే అనేక మంది ప్రాణత్యాగం చేశారన్నారు. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా తెలివైన వాళ్లని.. వారికన్నీ తెలుసని చెప్పారు. యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేయాలని కవిత నిర్ణయించారు. ఈ మేరకు జాగృతి జనంబాట పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. అక్టోబర్ 25 నుంచి ఫిబ్రవరి 13 వరకు

..మిగతా 2లో




# జర్నలిస్టులకు గుడ్ న్యూస్

## అక్రిడిటేషన్‌లపై మంత్రి పొంగులేటి కీలక అప్డేట్

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి, ఐ డపీఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జీ.మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా

..మిగతా 2లో




# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. మాగంటి సునీత నామినేషన్

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేశారు. షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఆమె నామపత్రాలు సమర్పించారు. ఆమె వెంట పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, నేతలు, కార్యకర్తలు ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు భారత రాష్ట్ర సమితి బీఫామ్ ఇచ్చింది. నవంబర్ 11న పోలింగ్, 14న కౌంటింగ్ ఉండనుంది.

## తెలంగాణ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

### కేటీఆర్ కీలక కామెంట్స్

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం)



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ సంఘాలు జరపనున్న రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ మద్దతిచ్చింది. వివరాలు... అక్టోబర్ 18వ తేదీన బీసీ సంఘాలు జరపనున్న బంద్‌కు మద్దతు కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీసీ సంఘాల నేతలు, రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపైన తమ పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా తాము చెప్పామని తెలిపారు. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు తాము కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు ఇచ్చామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపైన ఐదు రకాలుగా మాట్లాడుతోందని విమర్శించారు. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెబుతుందని మండిపడ్డారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని తాము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు తమ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇచ్చిందని చెప్పారు. తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని ఖచ్చితంగా త పార్టీ తరఫున నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాల ప్రతి ప్రయత్నాన్ని తమ పార్టీ తరఫున సపోర్ట్ చేస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావని జోస్యం చెప్పారు.

## బీజేపీలో బీసీలకు చోటు లేదు

### ఇది కిషన్‌రెడ్డి రాజ్యం: రాజాసింగ్

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం)



తెలంగాణలో రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్ గా మారాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా.. ఆయన మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక జరగనుంది. కాగా లేటెస్ట్‌గా బీజేపీ ఆదిష్టానం అభ్యర్థిని ప్రకటించింది. లంకల దీపక్‌రెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేస్తూ అనౌన్స్ మెంట్ ఇచ్చింది. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదేమి . రాజ్యం ఇదేమి రాజ్యం కిషన్ రెడ్డి రాజ్యం కిషన్ రెడ్డి రాజ్య అంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ నినాదం చేశారు. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా.. ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా.. భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారన్నారు. కానీ రాష్ట్రంలో ఉప ఎన్నికలు కానీ వస్తే బీసీలనే మర్చిపోతారని ఫైర్ అయ్యారు. బీసీలు తెలంగాణ బీజేపీలో ఎక్కడున్నారో చెప్తారా అని కిషన్ రెడ్డిని ప్రశ్నించారు.

గతంలో తానెప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదని.. హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడానని గుర్తు చేశారు. కానీ ఈమొదటిసారి ఇలా మాట్లాడటానికి కారణం ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి.. బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారని చెప్పారు. ఇక బీజేపీ నుంచి పోటీలో ఉన్న లంకల దీపక్ రెడ్డికి అభినందనలు తెలిపారు. లంకల దీపక్‌రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. 2023 ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, భారత రాష్ట్ర సమితి తరఫున సునీత బరిలో నిలిచారు. నవంబర్ 11వ తేదీన ఈ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరుగనుంది. ఈ ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మరోవైపు తెలంగాణలో శాసనసభ్యుల మరణం తర్వాత జరిగే ఉప ఎన్నికల్లో సానుభూతి పెద్దగా వర్కవుట్ అయినట్లు కనిపించట్లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2014 తర్వాత జరిగిన అయిదు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపించిందని చెబుతున్నారు. అయిదుసార్లు ఉప ఎన్నికలు జరిగితే నాలుగు సార్లు మరణించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఓటమి పాలయ్యారని జోష్యం చెప్తున్నారు. దాంతో ఈసారి ఏం జరగనుందని రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా చర్చ నడుస్తోంది.

# జిల్లాల యాత్రకు కవిత

మొదటి పేజీ తరువాయి...

నాలుగు నెలల పాటు 33 జిల్లాల్లో యాత్ర నిర్వహించనున్నారు. అయితే ఈ యాత్రలో కేసీఆర్ ఫోటోను పెట్టుకోవటం లేదని కవిత స్పష్టం చేశారు. జాగృతి కార్యక్రమాల్లో కేసీఆర్ ఫోటోను పెట్టుకున్నాం కానీ ఇప్పుడు తాను ఆ పార్టీలో లేను కాబట్టి... అందుకే తన తరఫున క్లారిటీ ఇస్తున్నానని తెలిపారు. – చెట్టు పేరు చెప్పుకొని బతికే ఉద్దేశం తనకు లేదన్నారు కవిత. – ఆ చెట్టు నీడ లో ఉన్నంత వరకు దుర్మార్గుల బారి నుంచి చెట్టును కాపాడేందుకు ఎంతో ప్రయత్నం చేశానని చెప్పుకొచ్చారు. తాను నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసే వరకు జాగృతిలో కేసీఆర్ గారి ఫోటో పెట్టలేదన్నారు కవిత.

**నిజామాబాద్ నుంచి జాగృతి జనం బాట ప్రారంభం**

తన దారిలో తాను వెళ్తుండగా కేసీఆర్ ఫోటో పెట్టుకోవటం నైతికంగా సరికాదన్నారు కవిత. అక్టోబర్ 25 నుంచి నిజామాబాద్ నుంచి జాగృతి జనం బాట ప్రారంభం కానుందని వెల్లడించారు. తాను జనం ఏం చెబుతారో వినాలనే జనం బాట కార్యక్రమం చేపడుతున్నానని కవిత చెప్పుకొచ్చారు. ప్రజల దగ్గరకు వెళ్లి వాళ్లు చెప్పే మాటలు వినాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు. – తెలంగాణ వస్తే ఏం కావాలని ప్రజలు కోరుకున్నారో... ఏం జరిగిందో, ఏం జరగాలని కోరుకుంటున్నారో తెలుసుకోవాలనుకుంటున్నా అని కవిత తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోతో కవిత యాత్రను చేయనున్నారని, బీసీ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ఈ యాత్రకు ప్లాన్ చేసినట్లుగా టాక్ నడుస్తోంది. ఇక –జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకు చిన్న విషయం అన్న కవిత.. తెలంగాణ అనేదే పెద్ద అంశమని కవిత చెప్పుకొచ్చారు. పార్టీ తనను సస్పెండ్ చేశాక ఎమ్మెల్సీ పదవి పైన తనకు వ్యామోహం పోయిందన్నారు. కాగా అంతర్గత విమర్శలు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాల ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ జరిగిన మరుసటి రోజు ఆమె బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఆమె చేపట్టనున్న యాత్ర రాజకీయంగా






దమ్మాయిగూడలోని పద్మశాలి టౌన్షిప్ లో ఉచిత వైద్య శిబిరం.

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి: డాక్టర్ భాస్కర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( దమ్మాయిగూడ మున్సిపల్ ) అక్టోబర్ 15 ( నమస్తే ఉదయం ) దమ్మాయిగూడ :- ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని డాక్టర్ భాస్కర్ అన్నారు. బుధవారం శ్రీ ఆదిత్య ఆస్పత్రి వైద్యుల సహకారంతో దమ్మాయిగూడ పరిధి పద్మశాలి టౌన్షిప్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలు చేయించుకొని వైద్యుల సలహాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య ఆసుపత్రి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను పాటించడం వలన ఆరోగ్యంగా ఉంటారని ఆయన సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రీధర్, ఆస్పత్రి సిబ్బంది అంజలి, డి సృజన, శివ, అశోక్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్కేసర్ గురుకుల పాఠశాలలో అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు..

## గురుకుల పాఠశాలకు పూర్వ వైభవం సంతరించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపాలిటీ ) అక్టోబర్ 15 ( నమస్తే ఉదయం ) ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఉన్న గురుకుల పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై బుధవారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన అఖిలపక్ష నాయకులు సింగిరెడ్డి రామిరెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, వేముల సంజీవ గౌడ్, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డిలు సంయుక్తంగా పాఠశాల పరిస్థితిని హెడ్మాస్టర్ తో మాట్లాడి పాఠశాల పరిస్థితులను తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలపై వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాల అంటే ఒక చరిత్ర గల విద్యాసంస్థ అన్నారు. ఈ పాఠశాలను కించపరిచేలా పేరు ప్రతిష్టను దెబ్బతినేలా కొంతమంది చేస్తున్న ప్రయత్నాన్ని వారు ఖండించారు. ఈ పాఠశాల రోజు రోజుకు పరిస్థితి దిగజారడం బాధను కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల స్థలాన్ని ప్రభుత్వం ఎండోమెంట్ నుంచి స్వాధీనం చేసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గురుకుల పాఠశాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ముందుకు రావాలన్నారు. పాఠశాల పరిస్థితి చాలా దీనంగా ఉందని పాఠశాలలో సత్వరమే బోధన సిబ్బందిని ప్రభుత్వం ద్వారా లేదా స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం విద్యార్థుల సంఖ్యలను పెంచాల్సిన అవసరం ఉందని వారు గుర్తు చేశారు. ఈ విద్యాసంస్థలను ఎవరు రాజకీయంగా వాడుకోవాల్సిన అవసరం లేదని అభిప్రాయం వ్యక్తపరిచారు. ఇప్పటికైనా కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాలను వీడి విద్యాసంస్థను కాపాడాలని ఘట్కేసర్ ప్రజలకు, పూర్వ విద్యార్థులకు, రాజకీయ పార్టీ నాయకులకు, యువజన సంఘాలను కోరారు. ఈనెల 19 వ తేదీ ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు గురుకుల పాఠశాల మైదానంలో జరిగే పూర్వ విద్యార్థుల, యువజన సంఘాలతో పాటు అన్ని పార్టీల నాయకుల జేఏసీ మద్దతుతో నిర్వహించే గురుకుల పాఠశాల పరిరక్షణ కార్యాచరణ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరై ఈ విద్యాసంస్థను కాపాడాలన్నారు. ఆదివారం జరగబోయే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు ఘట్కేసర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు చందుపట్ల మైహిపాల్ రెడ్డి, కొమ్మిడి మధుసూదన్ రెడ్డి, అనుభయ్ గారు. సారా మురళి గౌడ్, ఎండి నజీర్, దేవరకొండ రాజా చారి, అల్లు కమలాకర్, ఎం ఏ ఖలీల్, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, బొంత సుధాకర్, విక్రాంత్ రెడ్డి, భోగా అర్జున్, నగేష్, జహంగీర్, అంజయ్య చారి, రొడ్డ యాదగిరి, రజనీష్, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ రజిని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఎండి సిరాజ్. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కోసం తమ ఇండ్లు స్థలాలు త్యాగం చేసిన ఏసిరెడ్డి నగర్ వాసుల్ని విస్మరిస్తారా....

### తక్షణం సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మౌలిక వసతులు కల్పించాలి...

### సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం): పోరాటాలు ఉద్యమాలతో ఏర్పడిన జనగామ జిల్లాకు ప్రజలకు అందుబాటులో కలెక్టరేట్ ఉన్నది అంటే అది ఏసి రెడ్డి నగర్ గుడిసే వాసులు నాడు త్యాగం చేసిన ఫలితమే...వారికి పునరావాసం పథకం కింద ఎల్లంల రోడ్డుకు నిర్మించిన రెండు పడకల గదుల ఇండ్లలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సరియైన కరెంటు సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వారిని వారి త్యాగాన్ని విస్మరించడమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు.బుధవారం జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు ఎసిరెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మున్సిపల్ పౌర సేవలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతు. జనగామ జిల్లా కోసం పోరాడిన వారిలో నాటి ఏసి నగర్ గుడిషావాసులు ముందు వరుసలో ఉన్నారని అలాగే జిల్లా ఏర్పడ్డాక ప్రజలందరి కోసం అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు యువజన సంఘాలు కోరిక మేరకు ఇండ్లు స్థలాలు త్యాగం చేసిన వారికి జనగామ పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారు అక్కడ సరైన వసతులు లేక అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీ లేక వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అలాగే మురుగునీరు ఇండ్ల మధ్య నిలిచి దోమలు ఈగలు తో రోగాల బారిన ప్రజలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏసిరెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి మోడల్ కాలనీగా పట్టణంలో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కి డిమాండ్లతో కూడిన మెమోరండం అందజేశారు . ఈ ధర్నాకు రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ వంకుడోతు అనిత మద్దతు తెలిపారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇరి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, విజయేందర్, బిట్ల గణేష్, గంగాపురం మహేందర్, పట్టణ కమిటీ బూడిది ప్రశాంత్, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, శాఖ కార్యదర్శిలు పాము బిక్షపతి, బూడిద శ్రీకాంత్, సోల్తి రాములు, చిదురాల ఉపేందర్, ఎండి మునీర్, కుంటి మురళి, గాడి శివ, ధరావత్ గంగమ్మ, అంజమ్మ, బండి సిద్ధమ్మ, చీర రజిత, బిట్ల లక్ష్మి, ఎర్ర రజిత, నానగిరి సోమేశ్, ఎల్లయ్య షాడ, సునీత పసులాది, ఎల్లమ్మ బొట్ల, ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.



వైస్ ప్రెసిడెంట్గా నామినేషన్ పత్రం సమర్పిస్తున్నాయి ఏ రాజేష్

## ప్రెస్ క్లబ్ ఎన్నికలకు నామినేషన్లు

హైదరాబాద్, అక్టోబర్ 15(నమస్తే ఉదయం) రాజకీయం,సమస్యల పై మేధో అక్షర మధనం చేస్తూ...ప్రభుత్వాలకు ,ప్రజలకు మధ్య వారధిగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్ట్ లకు మానసిక ప్రశాంతత,ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని పొందేందుకు ఏర్పాటు చేసుకున్న ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు రానే వచ్చాయి. బుధవారం ఉదయం నుంచే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎంతో కోలాహాలంగా జరిగింది. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ జర్నలిస్ట్ రాజేష్. ప్రస్తుతం ట్రెజరర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఈసారి ఉపాధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు. క్లబ్ సభ్యులకు సేవలందించడంతో పాటు క్లబ్ అభివృద్ధిలో ఎ.రాజేష్ తన వంతు కృషి చేశారు. రాజేష్ కు మద్దతుగా అనేకమంది సీనియర్ జర్నలిస్టులు నామినేషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు కె.విరహత్ అలి, ఆర్. రవికాంత్ రెడ్డి , డి. విజయకుమార్ రెడ్డి, వి.రమేష్, వైట్ల.రమేష్, శిగా శంకర్ , హరిప్రసాద్, సి.వనజ, అబ్దుల్ ,ఈ.జనార్ధన్ రెడ్డి, ఎ. శ్రీకాంత్ ,ఎ.పద్మావతి, ఎం. రమాదేవి, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ నాయకులు బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టులకు గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి...

మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హైపవర్ కమిటీని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్‌ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి ఆహ్వానం

### జిల్లా సమన్వయాధికారి పి.శ్రీనివాసరావు



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025 – 26 విద్యాసంవత్సరానికి గాను మిగిలిన సీట్లను (బాలురు – 5 , 9 తరగతులలో, బాలికలు – 5,6,7 , 9 తరగతులలో) భర్తీ కొరకు దరఖాస్తులను కోరుతున్నట్లు జనగామ జిల్లా సమన్వయాధికారి పి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.5వ తరగతిలో ప్రవేశం కొరకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ వి టీజీ సెట్ –2025 రాసిన వారితో పాటు రాయనివారు కూడా అర్హులు గా పేర్కొన్నారు.6వ తరగతి నుండి 9వ తరగతులలో ప్రవేశం కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బ్యాక్లాగ్ వేకెన్సీ ఎగ్జామ్ బిఎల్వి సెట్ –2025 రాసిన వారితో పాటు రాయని వారు కూడా అర్హులన్నారు.

కావలసిన సర్టిఫికెట్స్

ఎంట్రన్స్ రాసిన ఎగ్జామ్ హాల్ టికెట్ (పరీక్ష రాసిన వారు)

ర్యాంక్ కార్డ్ (పరీక్ష రాసిన వారు) కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు (పరీక్ష రాసిన , రాయని వారు అందరూ తీసుకురావలెను). ఆసక్తి గల విద్యార్థులు ఈనెల అక్టోబర్ 16, 17 తేదీలలో సాయంత్రం ఐదు గంటల లోపు మీ దరఖాస్తునుతెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల/జూనియర్ కాలేజీ బాలురు, జనగామ నందు సమర్పించగలరు.

సీట్ల కేటాయింపు

పరీక్ష రాసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. పరీక్ష రాసిన వారు అందుబాటులో లేకపోతే, పరీక్ష రాయని వారికి కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు మాజీ సీఎం నారాయణస్వామి


## సంస్థగతంగా వాటిని బలోపేతం చేయాలి: కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు

### పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి

### ఏకాభిప్రాయంతోనే డిసిసి అధ్యక్షుని ఎన్నిక

కొత్తకోట ,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే విధంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా కొత్తకోట, మదనపురం మండలాల సమన్వయ కమిటీ సమావేశం కొత్తకోట మండల కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు పుదుచ్చేరి మాజీ సీఎం.నారాయణ స్వామి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలు నాయకులే పట్టుకొమ్మలని కాంగ్రెస్ పార్టీలో కొత్త ఒరవడి తీసుకురావాలని ఉద్దేశంతో అందరి అభిప్రాయం మేరకు డిసిసి అధ్యక్షున్ని నియమించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, టీపీసీసీ పరిశీలకులు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మండల అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, మేస్త్రి శ్రీను, బో యేజ్,కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాసరెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



కూకట్‌పల్లి, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం)పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య అట్టహాసంగా జరిగాయి. వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనంపల్లి పురం రెడ్డి మాట్లాడుతూ ప్రజల మనిషి బడుగు, బలహీన వర్గాల నాయకుడు, పేద ప్రజలు ఆశాజ్యోతి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ర్యాలంపాడు పునరావాస కేంద్రంలో పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి


పునరావాస కేంద్ర మ్యాప్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం)ర్యాలంపాడు పునరావాస కేంద్రంలో పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు పునరావాస కేంద్రంలో అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయబడుతున్నందున, గ్రామ ప్రజలు ఇక్కడికి వచ్చి ఇళ్లు నిర్మించి జీవితం కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. బుధవారం ధరూర్ మండలంలో ర్యాలంపాడు పునరావాస కేంద్రంలోని సదుపాయాలు కల్పించే అంశమై జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి గ్రామస్తులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ర్యాలంపాడు గ్రామ ప్రజలు తమ భూములను అందజేయడం వలన,జిల్లాలో 1,80,000 ఎకరాలకు సాగునీరు అందించే 4 టిఎంసీల రిజర్వాయర్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. భూములు కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వాటిని పునరాసవ కేంద్రాలలో అందజేస్తోందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం రోడ్లు, త్రాగునీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాము, గ్రామ పంచాయతీ భవనాలు, సబ్ సెంటర్లు, అంగన్వాడి కేంద్రాలు, దేవాలయాలు,చర్చిలు లాంటి అన్ని అవసరాలను లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ప్రతి ప్లాన్‌కి అనుగుణంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. భూసేకరణలో 67 ఎకరాల 28 గుంటలు భూమిలో మొత్తం 823 ప్లాట్లను ఏర్పాటు చేయగా, ఇప్పటికే 695 ప్లాట్లును భూ నిర్వాసితులకు మంజూరు చేయడం జరిగిందని, సమస్యలు ఉన్న 5 ప్లాట్లను ఖాళీ ఉన్న ప్లాట్లలో మళ్లీ అందించడం జరుగుతుందని తెలిపారు. 78 ప్లాట్లలో నీరు నిలుస్తున్నందున, మట్టితో భర్తీ చేసే వాటిని లెవెల్ చేస్తామని తెలిపారు. అనుకూలంగా లేని మరో 14 ప్లాట్లను కూడా ఖాళీ ప్లాట్లలో మంజూరు చేయడం జరుగుతుందని, లేదా వాటికి సంబంధించిన నూతన భూసేకరణ కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ సమస్యలు, త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు లింక్ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామానికి స్మశాన వాటికకు స్థలం కేటాయించడం జరుగుతుందని, అలాగే పెండింగ్‌లో ఉన్న షిఫ్టింగ్ చార్జీలను వెంటనే చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ గ్రామంలో 250 పైగా ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన ప్రతి ఒక్కరు తమ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం వారి ఖాతాల్లో నిధులు జమ అవుతాయని, అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించబడతాయని తెలిపారు. అర్హులైన వారికి రెండో విడతలో లబ్ధి పొందేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వం ద్వారా అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని, లబ్ధిదారులు ప్రతి ఒక్కరు తమ ఇళ్లు నిర్మాణాలను పూర్తిచేసుకుని సంతోషంగా, సౌభాగ్యవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాల్ అభివృద్ధిలో ర్యాలంపాడు గ్రామం చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రైతులు తమ స్వంత వ్యవసాయ భూములను త్యాగం చేయడం వలన, 4 టీఎంసీ రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమై, దాని ద్వారా 1,80,000 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని పేర్కొన్నారు.రైతుల త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని, వారికి తగిన గౌరవం, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గతంలో ముంపుకు గురైన ఆలూరు,చిన్నోనిపల్లి,నాగర్ దొడ్డి తదితర గ్రామాల్లో ఇప్పటికే అవసరమైన అన్ని రకాల సదుపాయాలు అందజేశామని తెలిపారు.ర్యాలంపాడు గ్రామానికి కూడా అదే విధంగా అన్ని వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ర్యాలంపాడు గ్రామంలో ఎక్కువ మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా గుర్తించి వారికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబం తమకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని, కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామాల్లో స్థిరంగా నివసించాలని సూచించారు. ఆర్ %డ% ఆర్ సెంటర్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ప్రజలకు పిలుపునిస్తూ, మీ సహకారంతోనే ఈ గ్రామం సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలించి,అన్ని పనుల వివరాలు,ప్రగతి పనుల పురోగతి గురించి చర్చించారు.అనంతరం గ్రామ ప్రజలు తమ సమస్యల పట్ల జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేకు వినతి పత్రాలను అందజేయగా, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ నరేందర్, నీటి పారుదలశాఖ ఈ.ఈ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


ఆలయాల అభివృద్ధి పై సమీక్షా సమీక్షా సమావేశం లో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే, ఎండోమెంట్ అధికారులు

# ఆలయాల అభివృద్ధి జరగాలి

### భక్తులకు మెరుగైన సదుపాయాలను కల్పించాలి

### ఆలయాల భూములను కాపాడాలి

### స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

### ఆలయాల అభివృద్ధి కి పూర్తి సహకారం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15( నమస్తే ఉదయం): జిల్లా లోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పరిధి లో గల ప్రధాన ఆలయల పైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ రామ క్రిష్ణ రావు లతో కలిసి దేవస్థానల చైర్మన్, ఈఓ, రెవిన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సమీక్షించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు కడియం శ్రీహరిమాట్లాడుతూ.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో గల అన్ని దేవస్థానాల అభివృద్ధి కి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు.జీడికల్ - రామచంద్ర స్వామి ఆలయం, చిల్పూర్ - బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ - తిరుమలనాథ స్వామి ఆలయం, నవాబ్ పేట - కోదండ రామస్వామి ఆలయం, చిన్నపెండ్యాల - లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, జఫర్ గడ్ - లక్ష్మి నరసింహ స్వామి ఆలయం...మొత్తం ఆరు దేవస్థానాలకు సంబందించి ఆలయల అభివృద్ధి పైన క్షుణ్ణంగా రివ్యూ నిర్వహించారు.నవంబర్ 10 వ తేదీన జరిగే జీడికల్ లక్ష్మి నర్సింహ స్వామి కళ్యాణన్ని పురస్కరించుకొని... తగు ఏర్పాట్లు చేయాలన్నారు.సీసీ రోడ్ వేయడం, ల్యాండ్ లేవలింగ్, జంగిల్ క్లియరెన్స్, మొక్కలను నాటడం అలాగే ఫెన్సింగ్, సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు, తదితర చర్యలను వెంటనే చేపట్టాలన్నారు.భక్తులు ఉండేందుకు రూమ్ లను నిర్మించాలన్నారుభక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నారు.కోదండ రామస్వామి గుడిలో కోతుల బేడద ను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న పెండ్యాల లక్ష్మి నర్సింహ స్వామి దేవస్థానంకి సంబందించి... రోడ్, విద్యుత్ సదుపాయాలను కల్పించాలన్నారు. దేవాలయాల భూములు అన్యాక్రాంతం కావద్దని...దేవస్థానం పేరు మీదున్న అన్ని భూముల సర్వే జరిపించి...రికార్డ్ లు పక్కాగా ఉండలని, హద్దులను పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... ఆలయాల అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తామని... అందుకు తగ్గట్టుగా రెవిన్యూ పరంగా వేగవంతం గా చర్యలు తీసుకుంటామన్నారు.దేవాలయల భూములను త్వరగా సర్వే చేపిస్తామ న్నారు. ఎండోమెంట్ అధికారులతో కో ఆర్డినేట్ చేసుకొనిహద్దు లను ఏర్పాటు చేయాలనీ తహసీల్దార్ లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు.ఈ సమావేశం లో జనగాం, స్టేషన్ ఘనపూర్ ఆర్డీ ఓ లు గోపీరామ్, వెంకన్నస్టేషన్ ఘనపూర్, చిల్పూర్, లింగాలఘనపూర్ జఫర్ గడ్, రఘునాథ్పల్లి తహసీల్దార్ లు, జీడికల్, చిల్పూర్ దేవస్థానం కమిటీ చైర్మన్ లు, దేవస్థానాల ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.


బిసి జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం లో బిసి నాయకులు

# ఈ నెల 18న జనగామ బంద్ విజయవంతం చేయాలని బిసి సంఘాల జాక్ పిలుపు

### జిల్లా కేంద్రంలో బిసి జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కేటాయించి ఎన్నికలు నిర్వహించాలని బిసి జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ ఈ నెల 18న జరిగే జనగామ బంద్ ను విజయవంతం చేయాలని బిసి సంఘాల జాక్ నాయకులు పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కురుమ సంఘం కమ్యూనిటీ హాల్లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జాయ మల్లేశం (కురుమ), పండుగ హరీష్ ముదిరాజ్ నేతృత్వం లో జరిగింది. ఈ సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు సెవెల్లి సంపత్, దూడల సిద్దయ్య గౌడ్, డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్, ఎండీ.సాదిక్ అలీ, మంగళంపల్లి రాజు, ప్రశాంత్ యాదవ్, రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షుడు చిక్కుడు బాలయ్య ముదిరాజ్, రామేశ్వరా చారి, చౌదర్పల్లి చంద్రశేఖర్, చింతకింది మల్లేష్, బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకుడు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ హై కోర్టు స్టేను తక్షణమే రద్దు చేయాలని, బీసీలకు తగిన న్యాయం జరగాలని నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన అక్టోబర్ 18 బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ జనగామ జిల్లాలో కూడా బంద్‌ను విజయవంతంగా అమలు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై హైకోర్టు విధించిన స్టేను తీవ్రంగా ఖండిస్తూ వివిధ బిసి కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఏకగ్రీవంగా పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం ఈ సమావేశంలో జిల్లా బిసి జేఏసీ కన్వీనర్‌గా సేవెల్లి సంపత్ కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సేవెల్లి సంపత్ మాట్లాడుతూ ఈ నెల 18న జరగబోయే బీసీ బంద్‌కు అన్ని వ్యాపార సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో మూసి వేయాలని కోరారు. బీసీల హక్కులను కాపాడుకునే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమం కొనసా గించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి శ్రీనివాస్, పిట్టల రజనీకాంత్, బోల్ల రాజ్ కుమార్, నీల సాంబరాజు, మారబోయిన శ్రీనివాస్, ఎన్.మహేందర్, సత్యం శ్రీనివాస్, శైలేంద్ర శ్రీనివాస్, కె.రాజు, చంద్రమౌళి, ఎం.సత్తయ్య, శ్రీనివాస్ నరసింహులు, సమ్మయ్య యాదవ్, కె.అవినాష్, మదన్, బోల్ల సంపత్ యాదవ్, పూర్ణ చందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులో ఎలాంటి అక్రమ రవాణాకు అవకాశం ఉండకూడదు

### గ్రామాలలో వీపీఓ అధికారులు రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల నిఘా ఉంచడం తో పాటు గ్రామాలలో ఎలాంటి సమాచారం అయిన తెలుసుకొని ఉండాలి

### పోగొట్టుకున్న 10 సెల్ ఫోన్లు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బాధితులకు అందజేత.

### సి.సి. కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు


ఐజ పోలీస్ స్టేషన్లో అధికారులతో చర్చిస్తున్న ఎస్పి శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి(అయిజ) అక్టోబర్ 15(నమస్తే ఉదయం) ఫిర్యాదుదారుల నుండి వచ్చే పాజిటివ్ స్పందనే పోలీస్ పని తీరుకు నిదర్శనంగా నిలుస్తుందని ఆ దిశగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత బాధ్యత తో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అధికారులకు, సిబ్బందికి సూచించారు. అలాగే పోగొట్టుకున్న 10 సెల్ ఫోన్లు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుచేతుల మీదుగా బాధితులకు అందజేసి, అయిజ పట్టణంలో ఏర్పాటు చేసిన 15 సి.సి. కెమెరాలను ప్రారంభించారు.వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ బుధవారం అయిజ పోలీసు స్టేషన్ ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.. కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. కర్ణాటక, ఆంధ్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ గా ఉన్నందున ఎలాంటి ఇల్లీగల్ రవాణా జరగకుండా చెక్ పోస్ట్ ల దగ్గర పటిష్ట నిఘా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ కు సూచించారు. రిసెప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. విపిఓ అడిగికారులు గ్రామాలపై పూర్తి అవగాహనా ఉండాలని, రౌడీ షిటర్స్, సస్పెక్ట్ ల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో తిరుగుతూ ప్రజలతో మమేకం అవ్వాలని, తద్వారా గ్రామాలలో ఎలాంటి సమాచారం కావాల్లన్న ముందస్తుగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 - 5 పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహణదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉ పయోగకరంగా ఉన్నాయని, అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉ పయోగపడుతుందన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు. ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంటా అదనపు ఎస్పీ కె శంకర్, డి.ఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సీఐ టాటా బాబు, ఎస్సై శ్రీనివాసులు, తరుణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.


పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేస్తున్న డాక్టర్ మురళీధర్ రావు

# పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకా వేయించుకోవాలి

### రైతులకు సూచించిన జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్ మురళీధర్ రావు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం): జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గోజాతి, గేదజాతి ఏడవ విడత ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని జాఫర్ గడ్ మండలంలోని రఘునాథపల్లి గ్రామపంచాయతీ వద్ద పశు వైద్య అధికారులు ప్రారంభించారు.మొదటిరోజు 23 క్యాంపులు నిర్వహించి 522 రైతులకు సంబంధించిన 5,748 పశువులకు టీకాలు వేసారు.ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ... 2025 అక్టోబర్ 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు నెలరోజులపాటు ఈ టీకా కార్యక్రమం కొనసాగుతుందన్నారు.నాలుగు నెలలు నిండిన పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణకు టీకా వేయించాలన్నారు.పశువులకు ఈ వ్యాధి సోకకుండా సంవత్సరంలో రెండుసార్లు అనగా ప్రతి ఆరు నెలల కు ఒకసారి తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. అంతేగాక వేయించినట్లుగా పశువులకు ట్యాగ్ వేయడం జరుగుతుందన్నారు.ఈ వ్యాధి పశువులకు సోకినట్లయితే ఉత్పత్తి, పునరుత్పత్తి నిలిచిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతారని, పశువులలో పాల ఉత్పత్తి తగ్గుతుందని, కాలిలో పుండ్లు ఏర్పడి వ్యవసాయ పనులకు సహకరించవని తెలియజేశారు.2030 వరకు ఈ గాలికుంటు వ్యాధిని పశువులలో సమూలంగా పారద్రోలేందుకు, రైతాంగం సహకరించాలని, జంతు సంబంధిత ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ఎగుమతితో మంచి ధర పలకటం ఉంటున్నందున రైతులు అమూల్యమైన పశుసంపద కాపాడుకునేందుకు ఈ సువర్ణ అవకాశం తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ దేవేందర్, పశు వైద్యులు డాక్టర్ శ్రీనాథ్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఉప్పర్పల్లి జన చైతన్య ఫేజ్-1, 2 లోని పార్కు స్థలాలతో పాటు, ఈసా కాలువ బఫర్ జోన్‌లో నిర్మించిన ఆక్రమణల తొలగింపు





అక్రమ నిర్మాణాలను నేల మట్టం చేసిన హైడ్రా అధికారులు

జన చైతన్య ఫేస్2లో హైడ్రా కూల్చివేతలు

బుద్వేల్, అక్టోబరు 15 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో రూ.139 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను బుధవారం హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు, ప్రభుత్వ భూములలో వెలసిన నిర్మాణాలను హైడ్రా ఇన్స్ పెక్టర్ తిరుమలేశ్ నేతృత్వంలో తొలగించి ఫెన్సిం గ్ పనులను చేపట్టడానికి సన్నాహాలు చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి...

హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు విస్తరించిన ఈసా కాలువ బఫర్ జోన్ లోని స్థలం తో పాటు, ఉప్పర్ పల్లి జన చైతన్య పేజ్-2 వద్ద ఉన్న ఓపెన్ ప్లాట్లను, జన చైతన్య ఫేజ్ - 2 లోని పార్కు స్థలాలను తప్పుడు ధృవీకరణ పత్రాలతో టోలిచౌకి కి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేశాడు. అందులో ప్రహరీలు నిర్మాణం చేసాడు. కొన్ని చోట్ల గదులను నిర్మించాడు. మరికొన్ని చోట షెడ్లను ఏర్పాటు చేశాడు. జన చైతన్య ఫేజ్ - 2 లో 120 ఎకరాలలో హుడా అప్రూవ్ లేఔట్ తో ఏర్పాటు చేసిన కాలనీలో నివాసం ఉండేవారికి పార్కులు లేకుండా పోయాయి. కాలనీలో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన పార్కులను కబ్జా చేయడంతో స్థానికులు బిత్తరపోయారు ఇదేంటని ప్రశ్నిస్తే ఆ స్థలం మాదని, మేము కొనుగోలు చేశామని చెప్పారు. దీంతో చేసేదేమిలేక జన చైతన్య ఫేజ్ - 1, 2 కాలనీల ప్రజలు, గోల్డెన్ హైట్స్ కాలనీ ప్రజలు, హాప్పి హొమ్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు అందరు కలసి ప్రజాప్రతినిధుల ద్వారా హైడ్రా కమిషనర్ ఏవి రంగానాథ్ ను కలసి ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ తో పాటు సిబ్బంది ఆ స్థలాలను పరిశీలించారు. ఈసా కాలువ బఫర్ జోన్ తో పాటు జన చైతన్య పేజ్ -2 కు చెందిన పార్కు స్థలాలు అన్యాక్రాతం అయ్యాయని నిర్ధారణ కు వచ్చారు.

**4.5 ఎకరాలను కాపాడిన హైడ్రా అధికారులు :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో విస్తరించి ఉన్న ఉప్పర్ పల్లి జన చైతన్య ఫేజ్ -2 లోని ప్రభుత్వ స్థలం తో పాటు, ఈసా కాలువ బఫర్ జోన్ లో ఉన్న సుమారు 45 ఎకరాలను (19,878 గజాలు)

ఓ ప్రైవేటు వ్యక్తి తప్పుడు పత్రాలను చూపెట్టి ప్రహరీ గోడలు నిర్మించడం, షెడ్లు వేయడం, గదులను నిర్మించడం చేశాడు. వాటిని అమ్మకానికి పెట్టాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు బుధవారం ఉదయాన్నే ఆ స్థలానికి వచ్చి బఫర్ జోన్, పార్కు స్థలాలలో వెలసిన అక్రమణలను తొలగించారు. ఆ స్థలం చుట్టు ఫెన్సింగ్ వేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం: కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం)శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహెూన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్, కరీమ్, నజీర్, షౌకత్ అలీ మున్నా, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, గౌస్, యాజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత వైజ్ఞానిక రంగంలో ఎన్నో కీలకమైన మార్పులు తెచ్చింది ఏపీజే అబ్దుల్ కలాం: బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం) భారతదేశ వైజ్ఞానిక రంగంలో ఎన్నో కీలకమైన మార్పులు తెచ్చి దేశం గర్వించదగ్గ వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం కాలనీ డివిజన్ పరిధిలో గల ఎల్లమ్మబండ గుడ్ విల్ చౌరస్తా సమీపంలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి బిఆర్ఎస్ సినియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వైజ్ఞానిక బలమిచ్చిన మిస్సైల్ మ్యాన్', శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ స్వామి, ఎస్.కే ఖాజా, జనార్దన్, కరీం, సురభి రమేష్ రావు, గౌస్, నాగేశ్వర్ రావు, ఇంతియాజ్, నర్సింహ, జెసిబి గౌస్, వీరేష్, ఫైరోస్, సురేష్, లతీఫ్, భాస్కర్, అక్బర్, వెంకటేష్, లక్ష్మి, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో 19వ వార్షిక రాజీవ్ గాంధీ స్మారక క్రీడా సమ్మేళనం

### క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం



కూకట్‌పల్లి, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం) తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో, ఐడీపీఎల్ వద్ద 19వ వార్షిక రాజీవ్ గాంధీ స్మారక క్రీడా సమ్మేళనం బహుమతి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూన రాఘవేంద్ర గౌడ్, మాజీ ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఎన్ఎస్ కేకే కళాశాల మొదటి బహుమతిని, విద్యా కళాశాల రెండవ బహుమతిని,ఎస్ ఆర్ జూనియర్ కళాశాల మూడవ బహుమతిని గెలుచుకున్నాయి. విజేతలకు రూ.5,000 నగదు బహుమతులు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తిని పెంపొందించేందుకు, శారీరక, మానసిక దృఢత్వాన్ని అభివృద్ధి చేసేందుకు, ప్రతి సంవత్సరం ఇలాంటి క్రీడా సమ్మేళనాలను నిర్వహిస్తున్నందుకు గొల్ల జాన్ ని ప్రముఖులు అభినందించారు.అనేక మంది ఉత్సాహభరితమైన విద్యార్థులు ఈ వేడుకలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ బిల్లా, యువజన కాంగ్రెస్ నాయకుడు శివ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయి కిరణ్, హరీష్, సాద్విక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు

కొత్తకోట,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం )భారతీయ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన శాస్త్రజ్ఞుడు, క్షిపిని శాస్త్రవేత్త, భారతదేశాన్ని అభివృద్ధి దేశంగా మార్చడానికి ప్రణాళికలు యువతకు స్ఫూర్తి దాత, భారతరత్న భారత 11వ. రాష్ట్రపతి మాజీ అబ్దుల్ కలాంగారి జయంతి సందర్భంగా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో ఘనంగా కలాం జయంతి వేడుకలను నిర్వహించరు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాదం రాణీ పరమేష్, , ప్రధానఉపాధ్యాయులు లక్ష్మయ్య , మాజీ వార్డుసభ్యులు నూర్జహాన్ కాసిం, సురేష్, బాబు, మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ యువకులు, భరత్, శేఖర్ శర్మ, మైనార్టీ సోదరులు, కరీం, శాలి, అబ్దుల్లా, బాబు రెడ్డి, పెద్ద అబ్దుల్లా, తారక్,వన సేవకుడు కొబ్బరన ,విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు కలకలం



గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం) గద్వాల జిల్లా లోగుప్త నిధుల తవ్వకాలు కలకలం సృష్టించింది. ఈ ఘటన బుధవారం కేటిదొడ్డి మండలంలో కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... కేటిదొడ్డి మండల కేంద్రం నుండి గువ్వలదిన్నె గ్రామ రోడ్డు పక్కన ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. అయితే గుప్తనిధుల కోసం చేపట్టిన తవ్వకాలు అసంపూర్తిగా ఉన్నట్లు గుర్తించారు. దుండగులు చేతకాక మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయినట్లు గమనించారు. ఆలయంలో ఎటువంటి వస్తువులు గానీ విగ్రహాలు గానీ ధ్వంసం కాలేదని భక్తులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పురాతన ఆలయాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భక్తులు ఆలయంలో పూజ నిర్వహించడానికి వెళ్లగా అక్కడ పరిస్థితిని గమనించి గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన విషయాన్ని పోలీసులకు చేరవేశారు. కేటిదొడ్డి పోలీసులు వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మండల పరిధిలో ఎవరైనా గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబర్ 15(నమస్తే ఉదయం) ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామనిరాజేంద్ర నగర్ నియోజక వర్గం బిజెపి ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లక్ష్మీ గూడ బృందావన్ కాలనీ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు పర్యటించి కార్పొరేటర్ తో గల శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైప్ లను పనుల కోసం జలమండలి అధికారులతో కలిసి కాలనీ లో పర్యటించారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న పలు సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ వ్యవస్థ పనులను , బృందావన్ కాలనీ లోని పుల్లిగుట్ట నాలా పనులను పర్యవేక్షిస్తూ పనులను విలు సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి... ప్రజా సమస్యల శాశ్వత పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారని కార్పొరేటర్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాండు యాదవ్, డివిజన్బిజెపిఅధ్యక్షుడు ఆడికే జనార్ధన్, హనుమంత్ రెడ్డి, ఆడికే శివ, ధనరాజ్, సతీష్, రంజిత్ సింగ్, రజనీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, అనిల్ రాజు శంకర్ రెడ్డి, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ లో చేరిన పాతబస్తీక్ చెందిన ప్రముఖ నాయకులు అలీ మస్కతి, పవన్ కుమార్ ఆగర్వాల్ లను సన్మానిస్తున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు.
హైదరాబాద్ కాంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి పుస్తే శ్రీకాంత్




డిజిటల్ క్యాంపస్ ఆన్ గూగుల్ క్లౌడ్" ఒప్పంద పత్రం విడుదల చేస్తున్న గవర్నర్ జిష్ణు దేవర్మ

## మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ గూగుల్‌తో భారతదేశంలోనే అతిపెద్ద డిజిటల్ ఒప్పందం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 ( నమస్తే ఉదయం) మేడ్చల్ జిల్లా మైసమ్మ గూడ లో మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ గూగుల్ తో భారతదేశంలోనే అతిపెద్ద డిజిటల్ ఒప్పందం "డిజిటల్ క్యాంపస్ ఆన్ గూగుల్ క్లౌడ్" ఘనంగా ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదగా బుధవారం "డిజిటల్ క్యాంపస్ ఆన్ గూగుల్ క్లౌడ్" కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన చేసిప్రారంభించారు.తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ గూగుల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇది భారతదేశంలోనే అతి పెద్ద డిజిటల్ భాగస్వామ్యంగా నిలవనుంది. దీని ద్వారా 50వేల మంది విద్యార్థులకు రాబోయే రోజుల్లో సాంకేతిక నైపుణ్యాలు, ఏఐ ఆధారిత విద్యా పద్ధతులు, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన విద్యాసంస్థల సర్టిఫికేషన్‌లు అందించబడతాయి.మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ క్యాంపస్, హైదరాబాద్ లో జరుగుతుంది.ఈ చారిత్రాత్మక వేడుకలో 50 వేల మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. గూగుల్ లోగోతో ఉన్న 50,000 బెలూన్లు ఆకాశంలోకి ఎగరేస్తూ ఈ డిజిటల్ భాగస్వామ్యానికి ప్రత్యేక ఆకర్షణ.. మల్లారెడ్డి విద్యాసంస్థలు విద్యార్థిని, విద్యార్థులు చే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుతులను అలరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,గూగుల్ సంస్థ నుండి మిస్టర్ వైభవ్ కుమార్ శ్రీవాస్తవ (ఇండియా హెడ్ %-% ఎడ్యుకేషన్ %ఒ% ఎడ్‌టెక్స్) మరియు మిస్టర్ సిద్ధార్థ్ దల్వాడి (దక్షిణ భారత హెడ్ %-% ఎడ్యుకేషన్ %ఒ% ఎడ్‌టెక్స్) మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత , ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , చైర్మన్ డా" చామకూర భద్రారెడ్డి,,వైస్ చైర్మన్ డా" ప్రీతీ రెడ్డి తదితరులు హాజరైనారు.

# అగ్రికల్చరల్ ఎకనామిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి లక్ష రూపాయల నగదు

**పారితోషికాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చిన డాక్టర్ వైఎస్ఆర్, డాక్టర్ కేవీపీ చారిటబుల్ ట్రస్టు**

**మాజీ ముఖ్యమంత్రి రైతు బాంధవునిగా పేరు తెచ్చుకున్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరున ఈ అవార్డు**




బుద్వేల్, అక్టోబరు 15 (నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షిక స్నాతకోత్సవం సందర్భంగా అగ్రికల్చరల్ ఎకనామిక్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి రూ. లక్ష నగదు బహుమతిని అందజేయడానికి రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ కేవీపీ రామచంద్రరావు ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఓ లేఖ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య కు తెలియపరిచారు. తన సహచర మిత్రులు రైతు భాందవుడు, ప్రజా నాయకునిగా పేరు తెచ్చుకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిమగత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పేరున ఈ నగదు పారితోషికాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. బీఎస్సీ అగ్రికల్చరల్ చదివే విద్యార్థులు అగ్రికల్చరల్ ఎకనామిక్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే వారికి ఈ నగదు బహుమతిని డాక్టర్ వైఎస్ఆర్, డాక్టర్ కేవీపీ చారిటబుల్ ట్రస్టు పేరున ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టి అమలు చేశారని లేఖలో పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా ఆయన హయాంలోనే ప్రారంభమైందన్నారు. వ్యవసాయ రంగానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి అమెరికా అధ్యక్షునిగా పనిచేసిన జార్జ్ బుష్ ను వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రప్పించారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి, ఉన్నతాధికారులు అంగీకరిస్తే ప్రతి సంవత్సరం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగే వార్షిక స్నాతకోత్సవంలో అగ్రికల్చరల్ ఎకనామిక్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే వారికి డాక్టర్ వైఎస్ఆర్, డాక్టర్ కేవీపీ చారిటబుల్ ట్రస్టు తరపున లక్ష రూపాయల నగదు బహుమతిని అందజేయడం జరుగుతుందన్నారు. దానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం వర్గాలు సానుకూలత తెలిపినట్లు తెలిసింది. అదే కనుక జరిగితే వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగే వార్షిక స్నాతకోత్సవంలో విద్యార్థులకు ఇచ్చే నగదు బహుమతులలో ఇదే ఎక్కువని చెప్పవచ్చు.


Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699.** Cell: 9492148733